వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 120 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-






వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 120 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-



## ముగిసిన బతుకమ్మ వేడుకలు

- ఊరువాడ సంబరాలతో వీడ్కోలు
- హైదరాబాద్ సహా పట్టణాల్లో ప్రత్యేక ఏర్పాట్లు
- ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం

హైదరాబాద్,
తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. గురువారం సద్దుల బతుకమ్మతో పండగ ముగిసింది. ఊరూవాడా తొమ్మిది రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగుతోంది. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడుతున్నాయి.

-మిగతా 3 లో




## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

- ఏపీకి రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు


న్యూఢిల్లీ, కేంద్ర పనుల్లో రాష్ట్రాలకు చెల్లించాల్సిన వాటాలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసింది. ఇందులో తెలుగు రాష్ట్రాలకు కలిపి దాదాపు రూ.11 వేల కోట్లు విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ. 7,211 కోట్లు, తెలంగాణకు రూ. 3,745 కోట్లు విడుదలయ్యాయి. అన్ని రాష్ట్రాలకు కలిపి రూ.1,78,173 కోట్లు రిలీజ్ చేశారు. అక్టోబరు,

-మిగతా 3 లో

## రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు




- అశ్రునయనాల మధ్య రతన్ టాటా అంత్యక్రియలు
- పార్సి సంప్రదాయాలతో నిర్వహణ
- మహారాష్ట్ర ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహణ
- వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు
- అమిత్ షా, సిఎం షిండే, పారిశ్రామిక దిగ్గజాల నివాళి



ముంబై,
పారిశ్రామిక దిగ్గజం,టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వ

-మిగతా 3 లో





## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి

వ్యాపార రంగంలో విలువలకు పట్టం కట్టారని నివాళి

హైదరాబాద్,
ప్రముఖ పారిశ్రామిక వేత్త, మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈరోజు దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటు అని అన్నారు. రతన్

-మిగతా 3 లో

## కొండా సురేఖపై కేటీఆర్ దావా

- నాగార్జున కేసులో సురేఖకు కోర్టు నోటీసులు



హైదరాబాద్,
మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరపు న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు దీనికి సంబంధించిన

-మిగతా 3 లో

## కష్టకాలంలో భారత్ సహకారం మరువలేం



- మాల్దీవులకు భారత్ అండగా నిలిచింది
- ప్రకటన విడుదల చేసిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

మాలె,
భారత్ అందించిన ఆర్థిక సహాయం, స్థిరమైన మద్దతుకు మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా క్లిష్టసమయంలో అండగా ఉన్నారంటూ వెల్లడించారు. ఈ మేరకు మీడియా ప్రకటన విడుదల చేశారు. ఐదురోజుల భారత్ పర్యటనను ముగించుకొని స్వదేశానికి

-మిగతా 3 లో




## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...

- చీకటి తరవాత వెలుగు తప్పదు
- విలువులు, విశ్వసనీయతే శ్రీరామరక్ష
- మోపిదేవికి ఏం అన్యాయం చేశానని వెళ్లాడు
- రేపల్లె నియోజకవర్గ సమీక్షలో జగన్

అమరావతి,
కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవని.. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుందని, ఇది సృష్టి సహజమని వైకాపా అధినేత జగన్ చెప్పుకొచ్చారు. విలువలు, విశ్వసనీయతే శ్రీరామరక్ష అని అన్నారు. వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిపిస్తుంది.. మనం చేసిన మంచి పనులు ఎక్కడికీ పోలేదు. మనం చేసిన మంచి ప్రతి ఇంట్లో ఉందని పేర్కొన్నారు.రేపల్లె నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్

-మిగతా 3 లో



## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,
రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ లావోస్ చేరుకున్నారు. లావోస్ ప్రధాని సోనెక్స్ సిఫాండోస్ ఆహ్వానం మేరకు మేరకు లావోస్ చేరుకున్న ప్రధాని రెండు రోజుల పాటు అక్కడ పర్యటించనున్నారు. ఆసియాన్-ఇండియా సమ్మిట్, తూర్పు ఆసియా సదస్సుల్లో ప్రపంచ నేతలతో చర్చల కోసం ఎదురుచూస్తున్నానని ప్రధాని గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర వ్యూహాత్మక

-మిగతా 3 లో

## ఏపీకి వెళ్లండి..




- ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్ తదితరులకు షాక్
- పలువురు ఐఎఎస్‌లను ఎపికి కేటాయింపు
- వెంటనే రిపోర్టు చేయాలని కేంద్రం ఆదేశాలు

హైదరాబాద్,
తెలంగాణలో కొనసాగుతున్న పలువురు ఐఏఎస్ అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఆయా ఐఏఎస్ అధికారులు వెంటనే ఏపీలో రిపోర్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం

-మిగతా 3 లో



## ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

దాదాపు రూ.2000 కోట్లు ఉంటుందని అంచనా

న్యూఢిల్లీ,
దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. రమేష్ నగర్‌లో 200 కిలోల కొకైన్‌ను స్పెషల్ సెల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన కొకైన్ విలువ దాదాపు రూ.2000 కోట్లు ఉంటుందని వెల్లడించారు. జీపీఎస్ ద్వారా డ్రగ్స్ స్మగ్లర్స్‌ను కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు.. పక్కా ఎలాన్ ప్రకారం ఇవాళ పశ్చిమ ఢిల్లీలోని రమేష్ నగర్‌లో సోదాలు చేసి పెద్ద ఎత్తున డంప్ చేసిన కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. తమ రాకను

-మిగతా 3 లో

## తిరుమలలో బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

సూర్యప్రభ వాహనంపై ఊరేగిన స్వామి



**తిరుమల,**
శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. సూర్యుడు తేజోనిధి, సకల రోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటి వల్ల పెరిగే చెట్లు, చంద్రుడు, అతని వల్ల పెరిగే సముద్రాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి. సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుని దర్శనం వల్ల ఆరోగ్య, విద్య, ఐశ్వర్యం, సంతానం వంటి ఫలాలు భక్తకోటికి సిద్ధిస్తాయని నమ్మకం. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం మలయప్పస్వామి వారు చందప్రభ వాహనంపై విహరించి భక్తకులకు అభయమివ్వనున్నారు. చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చందప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది.

## పాక్‌లోనే అత్యధిక 'మరణశిక్షలు'

ప్రపంచవ్యాప్తంగా 26 శాతం ఇక్కడే



**ఇస్లామాబాద్:** మరణశిక్షలు విధించడంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ అగ్రగామిగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు ఎదుర్కొంటున్న వారిలో 26శాతం ఇక్కడే ఉన్నట్టు తాజా నివేదిక వెల్లడించింది. మొత్తంగా 2024 నాటికి పాకిస్థాన్‌లో 6161 మంది దోషులు మరణశిక్షను ఎదుర్కొంటున్నారని తెలిపింది. 'పాకిస్థాన్‌లో మరణశిక్షలు' పేరుతో లాహౌర్ కేంద్రంగా పనిచేసే జస్టిస్ ప్రాజెక్ట్ పాకిస్థాన్ (జేపీపీ) అనే న్యాయసేవల స్వచ్ఛంద సంస్థ వార్షిక నివేదికను విడుదల చేసింది. గతేడాది వరకు ఉన్న మరణశిక్షల సంఖ్య 2024 నాటికి 6161కి పెరిగిందని తెలిపింది. ఇటువంటి ఖైదీలు అత్యధికంగా పంజాబ్ ప్రావిన్సులోనే అత్యధికంగా 2505 మంది ఖైదీలు మరణశిక్ష ఎదుర్కొంటుండగా.. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో 2,311 మంది మరణశయ్యపై ఉన్నట్టు తెలిపింది.ప్రపంచవ్యాప్తంగా విధిస్తోన్న మరణశిక్షల్లో ఇది 26శాతమని, ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు అమలవుతున్న వాటిలో 13శాతం ఇక్కడేనని తాజా నివేదిక పేర్కొంది. 2004 నుంచి ఇప్పటివరకు 4,500 మందికి మరణశిక్ష విధించిందని, కనీసం రోజుకు ఒకరికి ఈ శిక్ష పడుతుందని తెలిపింది.

## తేనటీగల దాడిలో తండ్రి మృతి

–కొడుకు తదితరులకు తీవ్ర గాయాలు

–చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు



**జన్నసిరిసిల్ల,**
తండ్రీకొడుకులపై తేనెటీగలు దాడి చేయగా..దవాఖానలో చికిత్స పొందుతూ తండ్రి మృతిచెందాడు. కొడుకుతోపాటు మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభంపల్లిలో గురువారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. స్తంభంపల్లి గ్రామానికి చెందిన కందాడి లచ్చిరెడ్డి(61), కందాడి నవీన్‌రెడ్డి తండ్రీకొడుకులు. లచ్చిరెడ్డి రోజువారీ మాదిరిగా గురువారం తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. పత్తి చేను వద్ద వ్యవసాయ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడ ఓ చెట్టుకు ఉన్న తేనెటీగ తెట్టెపై చెట్టు కొమ్మ విరిగిపడడంతో తేనెటీగలు లేచాయి. సమీపంలో ఉన్న రైతులు కందాడి లచ్చిరెడ్డి, కందాడి నవీన్‌రెడ్డి, అల్లూరి రవీందర్‌రెడ్డి, నోముల రాజిరెడ్డితోపాటు కూలీ సుభాష్‌పై దాడి చేశాయి. స్థానికులు వెంటనే వీరిని వేములవాడలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ లచ్చిరెడ్డి మృతిచెందాడు. మిగిలిన రైతులు చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్నారు. కొడుకు నవీన్‌రెడ్డి పు÷–టటెడు దుఃఖంతో దవాఖాన నుంచి ఇంటికి వచ్చి తండ్రి లచ్చిరెడ్డి అంత్యక్రియలు నిర్వహించాడు. కాగా, పండుగ పూట తేనెటీగల దాడిలో రైతు మృతి చెందడంతో స్తంభంపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంచెలంచెలుగా ఎదిగిన రతన్ టాటా

–దేశ,విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసన

–ఉప్పును అయోడైజ్డ్ ఉప్పుగా మార్చిన మేధావి

–ప్రేమ ఫలించకపోవడంతో బ్రహ్మచారిగా జీవితం



**ముంబై,**
రతన్ టాటా 1937 డిసెంబరు 28వ తేదీన నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా ముంబైలో జన్మించారు. 8వ తరగతి వరకు ఆయన ముంబయిలోని కాంపియన్ పాఠశాలలో చదివారు. ఆ తరువాత కేథడ్రల్ అండ్ జాన్ కానన్ పాఠశాలలో చదువు కొనసాగించారు. శిమ్లాలోని బిషప్ కాటన్ పాఠశాలలోనూ చదివారు. 1955లో న్యూయార్క్‌లోని రివర్‌డేల్ కంట్రీ స్కూల్‌లో డిగ్రీ పూర్తి చేశారు. ఆ తరువాత కార్నెల్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్కిటెక్చర్ అండ్ స్టక్చ్రరల్ ఇంజినీరింగ్‌లో పట్టా అందుకున్నారు. అనంతరం హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో చేరి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేశారు. 1948లో ఆయన తల్లిదండ్రులు విడిపోయిన తర్వాత అమ్మమ్మ నవాజ్‌బాయి టాటా వద్ద పెరిగారు. రతన్ టాటా ఇప్పటికీ అవివాహితుడు. నాలుగుసార్లు పెళ్లి దాకా వచ్చారు కానీ మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కాలేదు. లాస్ ఏంజెల్స్‌లో ఉన్నప్పుడు ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను అని టాటా చెప్పారు. 1962 ఇండో–చైనా యుద్ధం కారణంగా ఆమె తల్లిదండ్రులు ఇండియాకు పంపించేందుకు అంగీకరించ లేదు. అలా లవ్ మ్యారేజ్‌కు బ్రేక్ పడిందని తెలిపారు. టాటా గ్రూప్ వ్యవస్థాపకుడు జంషెట్జీ టాటాకు ముని మనవడైన రతన్ టాటా ముంబైలో జన్మించారు. తల్లిదండ్రులు సూని టాటా, నావల్ టాటా.. ఆయన పుట్టిన పదేళ్లకు విడిపోయారు. ఇది కూడా టాటా జీవితంలో ఓ విషాదకరంగా మిగిలిపోయింది. ముంబై, సిమ్లాల్లో కొంతకాలం చదివిన అనంతరం.. ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం అమెరికాకు వెళ్లారు. అమెరికాలోని రివర్‌డేల్ కంట్రీ హైస్కూల్‌లో పట్టా పుచ్చుకున్న అనంతరం కార్నెల్ యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించారు. 1959లో డిగ్రీ పట్టా పుచ్చుకున్న రతన్ టాటా.. 2008లో అదే కార్నెల్ యూనివర్సిటీకి 50 మిలియన్ డాలర్ల విరాళం ఇచ్చారు. ఆ విశ్వవిద్యాలయ చరిత్రలోనే అతిపెద్ద అంతర్జాతీయ దాతగా నిలిచారు. అమెరికాలో పట్టభద్రుడైన అనంతరం.. 1961లో ఆయన టాటా గ్రూపులో చేరారు. తొలుత టాటా స్టీల్‌లో చిరుద్యోగిగా చేరిన ఆయన గ్రూపులోని వివిధ కంపెనీల్లో విభిన్న హోదాల్లో పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ డైరెక్టర్ ఇన్‌చార్జిగా.. 1981లో టాటా ఇండస్ట్రీస్ చైర్మన్‌గా.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించారు. రెండేండ్లు తిరిగే సరికి 1983లో సాల్ట్ ఇండస్ట్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తొలిసారిగా అయోడైజ్డ్ ఉప్పును ప్రవేశపెట్టారు. టాటా నామక్ దేశ్ కా నామక్ ప్రచారంతో వినియోగదారులను విశేషంగా ఆకట్టుకున్నారు. 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు చైర్మన్‌గా ఉన్నారు. మళ్లీ అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక చైర్మన్‌గా వ్యవహరించారు. 1962లో టాటా స్టీల్‌లో చేరడం ద్వారా తన వృత్తి జీవితాన్ని రతన్ టాటా ప్రారంభించారు. 1991లో టాటా సన్స్ ఛైర్మన్‌గా జేఆర్‌డీ టాటా వైదొలగారు. రతన్ టాటాను వారసుడిగా ప్రకటించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రతన్ టాటా.. సంస్థను భారీగా విస్తరించారు. పేదవాడి కారైన టాటా నానోతోపాటు టాటా ఇండికా కార్లను మార్కెట్‌కు పరిచయం చేశారు. 2012 డిసెంబరు 28న తన 75వ పుట్టిన రోజునాడు టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి రతన్ టాటా వైదొలగారు. సైరస్ మిస్త్రీని ఛైర్మన్ చేశారు. టాటా గ్రూప్ ఛైర్మన్‌గా21 ఏళ్లపాటు రతన్ టాటా పని చేశారు. గ్రూప్‌ను భారీగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆయన హయాంలో గ్రూప్ ఆదాయం 40 రెట్లు, లాభాలు 50 రెట్లు పెరిగాయి. 2016 అక్టోబరు 24వ తేదీన మిస్త్రీని తొలగించి మళ్లీ రతన్ టాటా, టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్ అయ్యారు. 2017 జనవరి 12వ తేదీన నటరాజన్ చంద్రశేఖరన్‌ను గ్రూప్ ప్రధాన సంస్థ టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమించారు. అప్పటి నుంచి రతన్ టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. పదవీ విరమణ తర్వాతా రతన్ టాటా వ్యాపారంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన వ్యక్తిగత హోదాలో 30 అంకుర సంస్థల్లో పెట్టుబడులు పెట్టారు. అందులో ఓలా ఎలక్ట్రిక్, పేటీఎం, స్నాప్‌డీల్, లెన్స్‌కార్ట్, జివామే వంటివి ఉన్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల సమయంలో టాటా గ్రూపును రతన్ టాటా పునర్వ్యవస్థీకరించారు. అదే సమయంలో స్థానికంగా రూపొందించిన టాటా నానో, ఇండికా కార్లను విడుదల చేసి, సంచలనం సృష్టించారు. 2004లో టీసీఎస్ పబ్లిక్ ఇష్యూ తీసుకొచ్చారు. అంతర్జాతీయంగానూ టాటా గ్రూపును విస్తరించడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. ఆంగ్లో–డచ్ స్టీల్ కంపెనీ కోరస్‌ను టేకోవర్ చేశారు. బ్రిటిష్ వాహన దిగ్గజం జాగ్వార్ ల్యాండ్ రోవర్‌ను కొనుగోలు చేశారు. బ్రిటిష్ టీ కంపెనీ టెట్లీనీ కొన్నారు. 991లో 5.7 బిలియన్ డాలర్లుగా ఉన్న టాటా గ్రూపు సంపదను 2016 నాటికి 103 బిలియన్ డాలర్లకు చేర్చడంలో రతన్ టాటా కృషి ఎనలేనిది. తన 25 లిస్టెడ్ కంపెనీల ద్వారా టాటా గ్రూప్ 2024లో రూ.85,510 కోట్ల లాభాలను ఆర్జించింది.

# గ్రూప్-1 పరీక్షలకు వర్గీకరణ వర్తింపచేయాలి

–అప్పుడే సిఎం రేవంత్‌ను నమ్ముతాం: మందకృష్ణ



**హైదరాబాద్,**
మాదిగలను నమ్మించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ప్రకటనలు చేసినా, నమ్మే పరిస్థితి లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకుండానే 11వేలకు పైగా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్లకూ వర్గీకరణ వర్తింపజేస్తామని చెప్పి, అమలు చేయకుండానే టీచర్ పోస్టులు భర్తీ చేశారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి శాసనసభలో చెప్పిన మాటలకే విలువలేదని విమర్శించారు. శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించి, అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తామంటే అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వమే కాదు.. రేవంత్ ప్రభుత్వం కూడా నిర్బంధాలతోనే నడుస్తోందని ఆరోపించారు. గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలకు వర్గీకరణ వర్తింపజేయాలని.. లేదంటే వర్గీకరణ తర్వాతే గ్రూప్–1 పరీక్ష నిర్వహించాలని, గ్రూప్–3 పరీక్షలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్–4 ఫలితాలు ఇప్పటికే 16 నెలలు ఆగాయని, వర్గీకరణ జరిగే వరకు మరో 2 నెలలు వాయిదా వేయాలని కోరారు. ఈ నెల 16న వరంగల్‌లో భారీ సమావేశం నిర్వహిస్తామన్న ఆయన.. ఆ సమావేశంలో అన్ని కమిటీల సభ్యులు పాల్గొంటారని అన్నారు. ఇప్పటివరకు ఆవేదనతోనే నిరసన చేశామని.. ఇకపై తమ ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# నోబెల్ సాహిత్యం విజేతగా దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్



**స్టాక్‌హోం,**
దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్‌ను సాహిత్యంలో నోబెల్ బహుమతి వరించింది. గత మూడు రోజులుగా సైన్స్ విభాగాల్లో బహుమతులు ప్రకటిస్తున్న నోబెల్ బృందం వరుసగా గురువారం సాహిత్యంలో ఈ అవార్డును ప్రకటించింది. చారిత్రక గాయాలను ఎదుర్కొంటూ, మానవ జీవితంలోని దుర్బలత్వాన్ని బట్టబయలు చేసే హృద్యమైన కవిత్వానికి నోబెల్ బహుమతి లభించింది. కాగా, దక్షిణ కొరియా రచయిత నోబెల్ బహుమతికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి. 53 ఏళ్ల హాన్ కాంగ్ 1993లో 'లిటరేచర్ అండ్ సొసైటీ' అనే మ్యాగజైన్‌లో అనేక కవితలను ప్రచురించడం ద్వారా తన వృత్తిని ప్రారంభించింది. 1995లో 'లవ్ ఆఫ్ యెయోసు' అనే చిన్న కథా సంకలనంతో ఆమె గద్య ప్రవేశం జరిగింది, ఆ తర్వాత అనేక ఇతర గద్య రచనలు, నవలలు మరియు చిన్న కథలు రెండూ వచ్చాయి. 2016లో 'ది వెజిటేరియన్' అన్న నవలకు అంతర్జాతీయ బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్నారు. మాంసాహారం మానేయాలని మహిళ తీసుకున్న నిర్ణయం వల్ల కలిగిన వినాశకరమైన పరిణామాలను ఈ నవల వివరిస్తుంది. సాహిత్యంలో నోబెల్ బహుమతిని 1901 నుండి ప్రదానం చేస్తున్నారు, సంవత్సరాలుగా 120 మంది గ్రహీతలతో. మొత్తం 116 సార్లు అవార్డు అందించబడింది, వారిలో 103 మంది పురుషులకు మరియు 17 మంది మహిళలకు మాత్రమే ఉన్నారు ? ఇది బహుమతి చరిత్రలో కొనసాగిన అద్భుతమైన లింగ అసమానత.అమెరికన్లు విక్టర్ అంబ్రోస్ మరియు గ్యారీ రువ్కున్ అక్టోబర్ 7న మెడిసిన్ బహుమతిని గెలుచుకోవడంతో నోబెల్ ప్రకటనలు ప్రారంభమయ్యాయి. జాన్ హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ హింటన్ మంగళవారం ఫిజిక్స్ నోబెల్ గెలుచుకున్నారు. బుధవారం, నవల ప్రోటీన్‌లను డీకోడ్ చేయడానికి మరియు రూపకల్పన చేయడానికి శక్తివంతమైన పద్ధతులను కనుగొన్న ముగ్గురు శాస్త్రవేత్తలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. నోబెల్ శాంతి బహుమతిని రేపు ప్రకటించనున్నారు. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అక్టోబర్ 14న ప్రదానం చేయనున్నారు. 1901 నుండి ప్రతి సంవత్సరం శాస్త్రాలు, సాహిత్యం, శాంతిలో సాధించిన విజయాలకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నారు. డైనమైట్‌ను కనిపెట్టిన స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వీలునామా మేరకు ఈ బహుమతిని ఏర్పాటు చేశారు.

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

(మొదటి తరువాయి)

అధికార లాంఛనాలతో నిర్వహించారు. అంతకుముందు పలువురు ప్రముఖులు రతన్ టాటా పార్థివదేహం వద్ద నివాళి అర్పించారు. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్‌కు తరలించారు. అనంతరం గురువారం సాయంత్రం అక్కడ నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తిచేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తయ్యాయి. కేంద్రహోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటి సిఎం ఫడ్నవీస్, శక్తికాంద్ దాస్, అంబానీ దంపతులు, ఇతర ప్రముఖులు నివాళి అర్పించారు. హిందూ, ముస్లింల మాదిరి కాకుండా పార్సీల అంత్యక్రియలు భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా భావిస్తారు. అందుకే శరీరాన్ని తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని



జొరాస్ట్రియన్‌ల విశ్వాసం. అందుకే ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశిరచిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్‌మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలని వీరి ఆశయం. పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ..మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిలో అంత్యక్రియలు కష్టంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాస్ట్రియన్ నియమాలకు అనుగుణంగానే అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు. రతన్ టాటా మరణించిన తర్వాత ఆయన అంత్యక్రియలు ఏ పద్దతిలో జరుపుతారన్న దానిపై విస్తృత చర్చ జరిగింది. ఆయన పార్దీవ దేహం వద్ద పార్సీ, మస్లిం, క్రిస్టియన్ , సిఖ్ అలాగే హిందూ మతాలకు చెందిన వారు ప్రార్ధనలు చేస్తూ కనిపించారు. రతన్ టాటాకు నివాళులు అర్పించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, వీఐపీలు ముంబైకి తరలి వచ్చారు రతన్ టాటా ఒక్క వ్యాపారవేత్తంగానే కాకుండా సేవతత్పరతో చాలా దేశ ప్రజల మన్ననలు పొందారు. అందుకే ఆయన లేరనే వార్త తెలిసిన తర్వాత అందరూ సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# ముగిసిన బతుకమ్మ వేడుకలు

(మొదటి తరువాయి)

సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యాయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి రమణీ యకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకున్నారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచుకున్నారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు.

# ఏపీకి వెళ్లండి..

(మొదటి తరువాయి)

ఆదేశించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కొనసాగుతున్న ఆమ్రపాలి కాట, విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్న రోనాల్డ్ రోస్, వాణిప్రసాద్, ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధప్రదేశ్ కేడర్ విభజనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు కేటాయించాలన్న ఐఏఎస్, ఐపీఎస్‌ల అభ్యంతరాలను తోసిపుచ్చింది. వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, ఆమ్రపాలి, వాణీప్రసాద్, మల్లెల ప్రశాంతి తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే, వారందర్నీ తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ.. వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రెటరీలకు కేంద్రం పంపింది. అయితే, తెలంగాణ కేడర్ కావాలంటూ 11 మంది అధికారులు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే, అధికారుల వినతిని కేంద్రం తిరస్కరించింది. అధికారులంతా సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందిన అనంతరం ఆమ్రపాలి కేంద్ర సర్వీసుల నుంచి తెలంగాణ సర్వీసుల్లో చేరారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కీలక బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, మూసీ రివర్ ఫ్రంట్ మేనేజింగ్ డైరెక్టర్, హెచ్‌జీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కమిషనర్‌గా కొనసాగుతున్న సమయంలోనే జీహెచ్‌ఎంసీ కమిషనర్ బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో ఎంతో మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ఉన్నప్పటికీ ఆమెకే ఐదు కీలక పోస్టులను సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారు. ఆ తర్వాత జరిగిన బదిలీల్లో మిగతా పోస్టులను నుంచి ఆమెను జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ పోస్టుతోపాటు పలు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి కాటా అమ్రపాలికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ షాక్ ఇచ్చింది. తనను తెలంగాణ క్యాడర్‌లోనే కొనసాగించాలని పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. ఆమెను విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు కేటాయిచారు. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో జాయినవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. 2010 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన అమ్రపాలి తనను తెలంగాణ స్థానికత ఉన్న అధికారిగా గుర్తించాలని చేసిన విజ్ఞప్తిని తోసి పుచ్చారు. ఖండేకర్ కమిటీ చేసిన సిఫారసుల ఆధారంగా ఆమె ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కే చెందుతారని కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ నిబంధనల ప్రకారం విభజించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి,క్యాట్‌కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ ఏపీలో సీఎస్‌గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిదేనని

# ఢిల్లీలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టివేత

(మొదటి తరువాయి)

ముందే పసిగట్టిన నిందితులు లండన్?కు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఇదే వారంలో ఢిల్లీలో రూ.5,600 కోట్ల విలువైన 500 కేజీల కొకైన్ పట్టుబడిన విషయం తెలిసిందే. దీంతో వారం వ్యవధిలోనే దేశ రాజధానిలో రూ.7,000 కోట్ల విలువైన కొకైన్ పట్టుబడింది. ఇవాళ పట్టుబడిన కొకైన్?కు ఇంతకు ముందు దొరికిన డ్రగ్స్?కు లింక్ ఉందని అధికారులు వెల్లడించారు. వారం వ్యవధిలోనే రూ.7,500 కోట్ల విలువైన 762 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేశామని.. దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ రవాణా ఇదేనని అధికారులు తెలిపారు. ఈ భారీ కొకైన్ రవాణా వెనుక అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ సిండికేట్ హస్తం ఉందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రత్యేక డ్రగ్ సిండికేట్ -భారత్?లోని ఢిల్లీ, ముంబైలలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని.. వీరికి- దుబాయ్‌తో కూడా లింకులు ఉన్నాయని పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వాటా విడుదల

(మొదటి తరువాయి)

2024లో చెల్లించాల్సిన సాధారణ వాయిదాకు అదనంగా ఒక ముందస్తు వాయిదా వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముందస్తు వాటాగా రూ. 89,086.50 కోట్లతో కలిపి మొత్తం రూ. 1,78,173 కోట్లు రిలీజ్ చేసింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు అభివృద్ధి, సంక్షేమ వ్యయాలకు ఆర్థిక సాయం అందించడానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపింది.

## కొండా సురేఖపై కేటీఆర్ దావా

(మొదటి తరువాయి)

పిటిషన్ దాఖలు చేశారు. భారాస నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు. ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. కొండా సురేఖపై ఇప్పటికే ప్రముఖ సినీనటుడు నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. ఇదిలావుంటే నాగార్జున పిటిషన్ ఆధారంగా మంత్రి కొండా సురేఖకు నాంపల్లికోర్టు నోటీసులు జారీ చేసింది. తన కుటుంబంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై హీరో నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాంటూ ఈనెల 8న కోర్టును కోరారు నాగార్జున. అలాగే వాంగ్మూలం కూడా ఇచ్చారు. సాక్షిగా సుప్రియ వాంగ్మూలాన్ని కోర్టు రికార్డు చేసుకుంది. ఆపై ఈరోజుకు విచారణను వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు గురువారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 23కు నాంపల్లి కోర్టు వాయిదా వేసింది.

## రతన్ టాటా మరణంపై రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతృత్వానికి ప్రతీక అని ముఖ్యమంత్రి కొనియాడారు. పద్మవిభూషణ్ సహా అనేక గౌరవ పురస్కారాలు అందుకున్న రతన్ టాటా ఇక మన మధ్య లేకపోవడం బాధకరమని అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా రతన్ టాటా ఎనలేని సేవలు అందించారని, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు రేవంత్. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని అన్నారు.

## కష్టకాలంలో భారత్ సహకారం మరువలేం

(మొదటి తరువాయి)

చేరుకున్న సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ముయిజ్జు భారత్‌లో అధికారిక పర్యటన చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. రెండుదేశాల మధ్య స్నేహం, భాగస్వామ్యం బలోపేతం అయ్యే విధంగా ఈ చర్చలు జరిగాయని ముయిజ్జు తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. మోదీ-ముయిజ్జు భేటీ సందర్భంగా మాల్దీవుల అవసరాలకు దిల్లీ ప్రాధాన్య మిచ్చింది. భారత్, మాల్దీవుల బంధం శతాబ్దాలనాటిదని వ్యాఖ్యానించిన మోదీ.. ప్రతి సంక్షోభంలోనూ ఆ దేశానికి తొలుత ఆపన్నహస్తం అందిస్తున్నది దిల్లీయేనని గుర్తుచేసిన సంగతి తెలిసిందే. మాల్దీవులకు తాజాగా 40 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. భారత్ సహకారంతో మాల్దీవుల్లో తలపెట్టిన పలు ఇతర అభివృద్ధి ప్రాజెక్టులనూ మోదీ, ముయిజ్జు సంయుక్తంగా ప్రారంభించారు. ఎగ్జిమ్ బ్యాంకు సౌజన్యంతో నిర్మించిన 700 సామాజిక గృహ యూనిట్లను ఆ దేశానికి భారత్ అప్పగించింది. విదేశీ మారక నిల్వల కొరతను అధిగమించడంలో మాల్దీవులకు దోహదపడేలా ఆ దేశంతో కరెన్సీ మార్పిడి ఒప్పందాన్ని దిల్లీ కుదుర్చుకుంది .తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ అని వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు.

## లావోస్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి, సహకారం భవిష్యత్తు దిశను రూపొందించడానికి ఆసియన్ నేతలతో చర్చిస్తానని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## కష్టాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...

(మొదటి తరువాయి)

రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయన్నారు. కార్యకర్తలు ఏ గ్రామంలోనైనా ఈ పనులన్నీ చేశామని గర్వంగా చెప్పుకోగలరన్నారు. చంద్రబాబులా అబద్ధాలు ఆడలేకపోయామని విమర్శించారు. చంద్రబాబు అబద్దాలతో పోటీపడలేకపోయామన్నారు. ఒకవేళ అలాంటి అబద్దాలు చెప్పినా.. ఇవాళ ప్రజల ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పిల్లలు రూ.15వేలు గురించి అడుగుతారు.. మహిళలు రూ.18వేలు గురించి అడుగుతారు.. పెద్దవాళ్లు రూ.48వేల గురించి అడుగుతారు.. మన హయాంలో ఇసుక మీద ప్రభుత్వానికి డబ్బులు వచ్చేవి.. ఇవాళ ఉచితం లేదు కానీ రెట్టింపు కన్నా, ఎక్కువరేట్లకు అమ్ముతున్నారని అంటూ మండిపడ్డారు. చంద్రబాబు అబద్దాలు చెప్పారని.. ప్రజలను అబద్దాలతో మోసం చేశారన్నారు. ఆ మోసాలకు గురైన ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. అన్నీ చేసిన వైసీపీకే ఇలా అయితే, ప్రజలను ఇంతలా మోసం చేసిన చంద్రబాబును ప్రజలు ఏం చేస్తారో అని... చంద్రబాబుకు సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరంటూ వ్యాఖ్యలు చేశారు. పార్టీని వీడి మోపిదేవి వెంకట రమణ వెళ్లిపోవడం బాధాకరమన్నారు.

# అంగరంగ వైభవంగా నవరాత్రి వేడుకలు





ప్రజా స్వేచ్ఛ
నిన్ కాలనీ బోడుప్పల్ శ్రీ శ్రీ శ్రీ మాతాజీ మాధవి ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం తమ ఇంటిలో నవరాత్రి ఉత్సవాలు ఈ రోజు స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షణాయనం ఆశ్వీజ శుద్ధ అష్టమి గురు వారం ఈరోజు మహాచండి దేవి అవతారంలో ఈ నవరాత్రుల్లో మాత్రమే మహా మహిమాన్విత అమ్మవారి ప్రత్యేక పూజలు అభిషేకాలు ప్రతిరోజు చండీ హోమాలు నిర్వహించి ప్రతిరోజు పలు రకాలు విశేషా అలంకారాలు బ్రహ్మశ్రీ మహా వేద పండితులచే ప్రవచనాలు వేద పండితులచే లలితా సహస్రనామాలతో వేద మంత్రాలచే ప్రతినిత్యం గణపతి పూజ కుంకుమ పూజ అఖండ దీపారాధన లక్ష్మీ గణపతి హోమం గాయత్రి అన్నపూర్ణాదేవి హోమం అమ్మవారికి నిత్య పూజలు చండి పారాయణం కుంకుమార్చనలు మహాభిషేకాలు మహా నైవేద్యాలు అతి ఘనంగా వైభవంగా భక్తుల మధ్యలో పిల్లలు పెద్దలు మహిళా మణులు ముత్తైదువులు అందరూ కలిసి హోమ పూజా కార్యక్రమంలో అమ్మవారికి పంచారతులు పంతులు గార్లచే ఆశీర్వచనములు భక్తి పాటలు భజనలు జరుగు చున్నవి హారతులు తీర్థ ప్రసాదములు సమర్పించబడు చున్నవి అమ్మవారి విశేష పలు అవతారాల దర్శనాలు దర్శించి అనుగ్రహ పాత్రులు అవుతున్నారు విశేష కార్యక్రమం లు జరుగుచున్నవి ఈరోజు ముఖ్య అతిథులుగా తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి గారు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి గారు టి పి సి సి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ మరియు నిన్ కాలనీ వాసులు ఇరు ప్రక్కల వారిగా చాలామంది భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి తమ భక్తి కొద్దీ పసుపు కుంకుమలు చీర సారీలు ఓడి బియ్యం సమర్పించుకొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు రవిరాజు జై గణేష్ రాహుల్ మరియు కాలనీవాసులు బంధుమిత్రులు విజయదశమి పండుగ ప్రాముఖ్యతను చాటుతూ విశిష్టతను తెలియజేస్తున్నారు చిన్నారులు నవదుర్గల వేషధారణతో శ్రీ శక్తి సామర్థ్యాలను తెలియజేస్తూ మహిషాసుర వద రావణ సంహారం శమీ పూజ ఆయుధ పూజ బొమ్మ ల కొలువు వంటి ఎంతో ఆకర్షనీయంగా జరుపుతుమన సంస్కృతి ఇతిహాసాల గొప్పదనాన్ని ప్రశంసించారు అమ్మవారు శక్తి స్వరూపిణి అని విద్యాసంపదలకు నిలయమని ఆమెను ఆదర్శంగా తీసుకొని ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని శక్తి స్వరూపమైన స్త్రీలు మానవుని జీవితంలో అడుగడుగునా ఆసరాగా ఉంటారని అటువంటి ఆడబిడ్డలను గౌరవించడం మన హిందువుల కర్తవ్యం అని ఈ పండుగను ప్రాంతాలవారీగా దసరా బతుకమ్మ రావణ సంహారం మొదలగు పండుగలు విధి విధానాలుగా జరుపుకుంటారని ఆ చల్లని తల్లి కరుణ అందరిపై ఉండాలని అందరికీ మరోసారి దసరా పండుగ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు శ్రీశ్రీశ్రీ మాతాజీ మాధవి ప్రభాకర్ గురుస్వామి గారు తెలియజేశారు అన్న ప్రసాదములు స్వీకరించి అందరూ భజనల తో భక్తి పాటలు పాడుచు చాలామంది భక్తులతో ఆహ్లాదకరంగా అంగరంగ వైభవంగా కార్యక్రమంజరిపి అమ్మవారి సేవలో పాల్గొంటూ ప్రతినిత్యం తీర్థప్రసాదాలు స్వీకరిస్తూ ఈ కార్యక్రమం లో అన్నప్రసాదాలు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందుచున్నారు

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

# ఘనంగా అమెరికాలో బతుకమ్మ సంబరాలు





ప్రజా స్వేచ్ఛ
అమెరికా లోని ఇండియానాపోలీస్ ప్రాంతంలో తెలుగు అసోసియేషన్ అఫ్ ఇండియానా వారి ఆధ్వర్యంలో హిందూ టెంపుల్ అఫ్ సెంట్రల్ ఇండియానాపోలీస్ వారు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణాకు చెందిన పలు ప్రాంతాలనుండి వచ్చి స్థిరపడిన తెలుగు వాళ్ళు అందరు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మన జనగాం కి చెందిన లయన్ పరిణీత రాజేష్ (మారిశెట్టి )దంపతులు ఏంతో వైవిధ్యమైన మరియు సృజనత్మాకాతతో బతుకమ్మ ని తయారుచేసి, మన దేశం గురించి మన సంస్కృతులు మన దేశ ఖ్యాతి ని పదింతలు చేసే దేశ ఆచార వ్యవహారాలు విదేశాల వారు కూడా స్పందించి సాంస్కృతిక నాగరికత సంప్రదాయాలను గౌరవిస్తూ విభిన్న ప్రాంతాలనుండి భక్తి నృత్యాలతో భజనలతో సంగీతాల తో మన ఆచారాలతో అందరికీ తెలిసేలా అక్కడ కూడా మన హిందూత్వం వెల్లి వెరిసేలా చేయడం మన తెలుగు వారికి గర్వకారణం.వారు ప్రతి సంవత్సరం ఇదే విధంగా తన సృజనత్మాకతను తెలియ చేస్తున్నారు. వీరిని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జిగారు టీపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ గారు వీరిని అభినందించారు మరియు రవిరాజు బ్రదర్స్ లయన్ K. V. రమేష్ రాజు (డిస్ట్రక్ట్ కాబినెట్ మెంబెర్ ) అభినందనలు తెలిపారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి జఫర్ గడ్
మండల కేంద్రంలోని ఉప్పగల్ గ్రామంలో చివరి రోజైనా తొమ్మిదవ రోజును సద్దుల బతుకమ్మగా నిర్వహిస్తారు .గౌరమ్మకునువ్వులు పెసర్లువేరుశెనగలు పెరుగన్నం బియ్యంతో చేసిన సత్తిపిండి పులిహోరని భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పిస్తారు మహిళలంతా ఆడి పాడిన తర్వాత కాలువల్లో కుంట్లలలో చెరువులో నిమజ్జనం చేస్తారు. ఎనిమిది రోజులతో పోలిస్తే 9వ రోజు పేరుచేబతుకమ్మ చాలా పెద్దగా ఉంటుంది. 9వ రోజు సాగే సద్దుల బతుకమ్మ చూసేందుకు ఊరు వాడంత ఒకచోటకు చేరుతారు. మహిళలు అందరూ ఉదయాన్నే నిద్రలేచి ఇల్లంతా శుభ్రం చేసుకొని ప్రకృతిలో దొరికే పూలన్నింటినీ తెచ్చుకొని బతుకమ్మను పేరుస్తారు.

# అమెరికాలో బతుకమ్మ సంబరాలు






**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

ప్రజా స్వేచ్ఛ
అమెరికా లోని ఇండియానాపోలీస్ ప్రాంతంలో తెలుగు అసోసియేషన్ అఫ్ ఇండియానా వారి ఆధ్వర్యంలో హిందూ టెంపుల్ అఫ్ సెంట్రల్ ఇండియానాపోలీస్ వారు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణాకు చెందిన పలు ప్రాంతాలనుండి వచ్చి స్థిరపడిన తెలుగు వాళ్ళు అందరు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మన జనగాం కి చెందిన లయన్ పరిణీత రాజేష్ (మారిశెట్టి )దంపతులు ఏంతో వైవిధ్యమైన మరియు సృజనత్మాకాతతో బతుకమ్మ ని తయారుచేసి, మన దేశం గురించి మన సంస్కృతులు మన దేశ ఖ్యాతి ని పదింతలు చేసే దేశ ఆచార వ్యవహారాలు విదేశాల వారు కూడా స్పందించి సాంస్కృతిక నాగరికత సంప్రదాయాలను గౌరవిస్తూ విభిన్న ప్రాంతాలనుండి భక్తి నృత్యాలతో భజనలతో సంగీతాల తో మన ఆచారాలతో అందరికీ తెలిసేలా అక్కడ కూడా మన హిందూత్వం వెల్లి వెరిసేలా చేయడం మన తెలుగు వారికి గర్వకారణం.వారు ప్రతి సంవత్సరం ఇదే విధంగా తన సృజనత్మాకతను తెలియ చేస్తున్నారు. వీరిని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జిగారు టీపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ తెలంగాణ స్టేట్ కన్వీనర్ గారు వీరిని అభినందించారు మరియు రవిరాజు బ్రదర్స్ లయన్ K. V. రమేష్ రాజు (డిస్ట్రక్ట్ కాబినెట్ మెంబెర్ ) అభినందనలు తెలిపారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# మానవత్వం చాటుకున్న

**-కొంగరి వెంకట మావో**

ప్రజా స్వేచ్ఛ
గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో తన తల్లిని కోల్పోయి తనకు కూడా కరెంటు షాక్ తగిలి తీవ్ర గాయాల పాలై అనారోగ్యంతో నెలరోజులపాటు సిద్దిపేట హాస్పిటల్ లో చికిత్స పొంది పూర్తిగా నయం కాకుండా నడవడానికి ఇబ్బంది పడుతున్న బైరా అనిల్ ను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ కరెంటు షాక్



కన్నా ముందే వికలాంగుడిగా ఉన్న బైరా అనిల్ కుటుంబం వ్యవసాయ కార్మిక నిరుపేద కుటుంబమని ప్రమాదవశాత్తు తన సొంత ఇంటిలో కరెంటు షాక్ తో తన తల్లి నీ కోల్పోయాడని ఇతను నడవలేని పరిస్థితిలో ఉన్నాడని విజ్ఞప్తి చేశారు. మరియు ఈ పరామర్శ సందర్భంగా సిపిఎం పార్టీ ముస్త్యాల గ్రామ శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్ పార్టీ సభ్యుడు కొంగరి కృష్ణమూర్తి, కర్రే సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించిన వయోవృద్ధుల సంఘం సభ్యులు



ప్రజా స్వేచ్ఛ నర్సంపేట ఆర్సీ
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా చెన్నారావుపేట గ్రామంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరిలోని మెయిన్ రోడ్ లను శుభ్రంగా ఊడ్చి చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కవి, సంఘ సభ్యులు కంది నారాయణరెడ్డి, వరంగంటి మల్లయ్య, పత్తి సంజీవరెడ్డి వరంగంటి కమారస్వామి, గట్ల కృష్ణ, ములుక అయిలయ్య, సిద్ధ కుమారస్వామి,తాళ్లపల్లి కొమ్మలు,కాసుల ఉపేంద్ర చారి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 10 ప్రజా స్వేచ్ఛ**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 28వ డివిజన్ పరిధిలోని శ్రీనిలయ కాలనిలో గురువారం సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఏఈ వినీల్ గౌడ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి మౌనిక రెడ్డి, అమృత నాయుడు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

---

**కూకట్ పల్లి అక్టోబర్ 10ప్రజా స్వేచ్ఛ**



సద్దుల బతుకమ్మ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## పట్వారీ శశిధర్ టీమ్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కూకట్ పల్లి అక్టోబర్ 10,ప్రజా స్వేచ్ఛ**

దేవి శరన్నవరాత్రుల సంధర్భంగా పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పిజెఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో రంగు రంగుల పువ్వులను పొగుచేసి బొడ్డెమ్మలను అలంకరించి బతుకమ్మలను ఒకదగ్గర చేర్చి మహిళలు చిన్నారులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ,దండియా ఆడుతూ సందడి చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిది గా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, మాదాపూర్, హాఫీజ్ పెట్ కార్పొరేటర్ లు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ పండగల గొప్పతనం తెలుపుతూ భవిష్యత్తు తరాలకు మన పాతతరం కట్టుబాట్ల ను అందించాల్సిన బాధ్యత మన పై ఉందని తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఏ ఒక్కరికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులను అభినందించారు.అనంతరం శశిధర్ మాట్లాడుతూ ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని ఇంతలా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపోయారు.కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



**కూకట్ పల్లి అక్టోబర్ 10ప్రజా స్వేచ్ఛ**



కూకట్ పల్లి లోని గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటి వద్ద కుటుంబ సభ్యులు అత్యంత సుందరంగా బతుకమ్మలను ఏర్పాటు చేశారు. అనంతరం కూకట్ పల్లిలోని రామాలయం హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మ సంబరాలు ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం రంగదాము చెరువు వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు మహిళలు పెద్ద ఎత్తున విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు బాణాసంచా ఆకట్టుకున్నాయి. అత్యంత సుందరంగా ఏర్పాటు చేసిన బతుకమ్మలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్..ఎంపీ ఈటెల రాజేందర్ బహుమతులు అందించారు.

# బాలికల హక్కుల పరిరక్షణకు సమాజం సన్నద్ధం కావాలి






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించ బడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళామంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసిందిబీ 2011, డిసెంబరు 19న జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా, అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందిని తీర్మానం పేర్కొంది.అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశువు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.వాషింగ్టన్ లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 62 మిలియన్లకు పైగా బాలికలకు విద్య అందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సు గల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా, నలుగురిలో బాలికల్లో ఒకరికి 18 ఏళ్ళకంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016, అక్టోబరు 11న, ఐక్యరాజ్యసమితి వుమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మా వాట్సన్, బలవంతపు బాల్య వివాహాలను అంతం చేయాలని ప్రపంచ దేశాలను, కుటుంబాలను కోరింది.చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిల పట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన ఒక అధ్యయనంలో భాగంగా… అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవు తున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హాఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం… చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది.బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది.ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగు తున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్బై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యాత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు.బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక… "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు.నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరిజ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు.

సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి.బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి.

# ఘనంగా సన్మానం చేయడం జరిగింది







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి




**ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) యొక్క లీగల్ సెల్, అభిషేక్ మాను సింగ్వి గారు, రాజ్యసభ సభ్యుడు, లీగల్ సెల్ (AICC) చైర్మన్ మరియు భారత దేశంలో ఉన్నత న్యాయస్థానం యొక్క సీనియర్ అడ్వకేట్‌ను సన్మానించే కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని లీగల్ సెల్ చైర్మన్ పోన్నం అశోక్ గౌడ్ గారు నేతృత్వం వహించారు. B. మహేష్ కుమార్ గౌడ్ గారు, TPCC అధ్యక్షుడు, మధు యాష్కి గౌడ్ గారు, మాజీ ఎంపీ మరియు ఇతర సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లీగల్ సెల్ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇది అక్టోబర్ 10, 2024న హైదరాబాద్, బేగంపేట్‌లోని టూరిజం ప్లాజా వద్ద జరిగింది.

–తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# శివ శక్తి స్వరూపమే దుర్గామాత

సృష్టియందు గల చరాచర వస్తువులన్నిటి యందు మానవాతీత మైన, అనిర్వచనీయ మైన, అవ్యక్త మైన, చైతన్య వంతమైన, ఏదో తెలియని ఒక మహా అద్భుత శక్తి ఒకటి దాగి ఉంది. ఈ సృష్టి యందుగల జ్యోతిర్మండల, గాలి, నిప్పు , నీరు, భూమి ఇవన్ని మానవ నిర్మితాలు మాత్రము కావు అన్నది అందరూ ఆమోదించే విషయం. ఆశక్తినే మహేశ్వరిశక్తి గాను, పరాశక్తి గాను, జగన్మాత శక్తి గాను పలు రూపాల్లో పిలుస్తూ ఉపాసిస్తూ ఉంటారు. ఈశక్తి లేకుంటే శివుడైనా ఏమి చెయ్యలేడని శివునియొక్క శక్తి రూపమే "దుర్గ" యని ఆది శంకరాచార్యులు అమృత వాక్కులో పేర్కొన్నారు. ఈ అమ్మవారు రాత్రిరూపం గలది అని పరమేశ్వరుడు పగలు రూపం గలవాడు అని ఈ దేవిని రాత్రి సమయాల్లో అర్చిస్తే సర్వ పాపాలు నాశన మౌతాయని సమస్త కోరికలు సిద్ధిస్తాయని మత్స్యపురాణం తెలియ చేస్తున్నది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దేవీ నవరాత్రులు జరుపు కుంటారు. ఎనిమిదవ రోజు.. అంటే ఆశ్వయుజ అష్టమి దుర్గాష్టమి లేదా మహాష్టమి పర్వదినం. ఈ నవరాత్రుల పుణ్య దినాలలో ఏనోట విన్నా ఈ దుర్గాసప్తశతి శ్లోకం వింటూ ఉంటాము."సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధకే, శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే"...మహాష్టమి నాడు 64 యోగినులను, దుర్గాదేవి రూపాలైన అష్ట నాయికలను అర్చిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో బ్రాహ్మణి, మహేశ్వరి, కామేశ్వరి, వైష్ణవి, వరాహి, నార్సింగి, ఇంద్రాణి, చాముండి - అనే ఎనిమిది శక్తి రూపాలను కొలుస్తారు. రక్తబీజగా పూజిస్తారు. దుర్గాష్టమి నాడు దుర్గాదేవిని పూజిస్తే ఈతి బాధలు తొలగి పోతాయని విశ్వాసం. నవరాత్రుల్లోని తొలి మూడు రోజులు దుర్గా రూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను, తర్వాత మూడు రోజులు లక్ష్మీరూపాన్ని ఆరాధించి సిరి సంపదలను, చివరి మూడు రోజులలో సరస్వతి రూపాన్ని ఆరాధించి జ్ఞానాన్ని పొందాలని ఆధ్యాత్మిక నిపుణులు చెపుతారు. మొదటి మూడు రోజుల్లో దుర్గాదేవి పూజించలేని



భక్తులు దుర్గాష్టమి, విజయ దశమి నాడు పూజ చేస్తే అష్టైశ్వర్యాలతో కూడిన సుఖ జీవితం లభిస్తుంది. రాక్షసుడు మహిషాసురుడిని కాళికా దేవీ సంహరించి నందుకు గుర్తుగా మనం ఈ నవరాత్రి వేడుకలు జరుపుకుంటాం. దుర్గాష్టమి రోజును ఆయుధాలకు, వాహనాలకు పూజ చేస్తారు. పాండవులు అరణ్యవాసం ముగించి, అజ్ఞాతవాసానికి వెళ్తూ జమ్మిచెట్టు కొమ్మల మధ్య తమ ఆయుధాలను దాచి వెళ్లారు. తిరిగి వచ్చిన తర్వాత అర్జునుడు జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తీసి, పూజించి, ఉత్తర గోగ్రహణ యుద్ధం చేశాడు. శత్రువులను జయించి విజయుడయ్యాడు. ఆయుధాలకు రక్షణ కల్పించిన జమ్మిచెట్టు పవిత్రతను సంతరించుకుంది. కనుకనే ఇప్పటికీ జమ్మిచెట్టుకు భక్తిగా పూజలు చేస్తారు. దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపిణి అమ్మవారు దుర్గా దేవి. ఈ రూపంలో అమ్మవారు దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. పంచ ప్రకృతి మహా స్వరూపాలలో దుర్గాదేవి మొదటిది. భవ బంధాలో చిక్కుకున్న మానవుడిని మాత అనుగ్రహించి మోక్షం ప్రసాదిస్తుంది. కోటి సూర్య ప్రభలతో వెలిగొందే అమ్మని అర్చిస్తే శత్రుబాధలు నశిస్తాయి. విజయం కలుగుతుంది. సకల గ్రహ బాధలు తల్లి నామం జపిస్తే తొలగి పోతాయి. ఆరాధకులకు అమ్మ శీఘ్ర అనుగ్రహ కారిణి, ఎర్రని బట్టలు పెట్టి, ఎర్ర అక్షతలు, ఎర్ర పుష్పాలతో అమ్మను పూజించాలి. దుర్గా సూక్తం పారాయణం చెయ్యాలి. " ఓం దుం దుర్గాయైనమ:" అనే మంత్రాన్ని పఠించాలి. పులగాన్నం నివేదనం చెయ్యాలి, దుర్గ, లలిత అష్టోత్తరాలు పఠించాలి. ఈ దినం "ఆయుధ పూజ లేక అస్త్రపూజ " చేయడం సాంప్రదాయం. ఈ రోజున వృత్తి ఉద్యోగాల్లో స్థిరపడిన వారు అస్త్ర పూజ చేస్తారు. తమ వృత్తికి సంబంధించిన సామగ్రిని, ముఖ్యమైన పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి పూజ చేస్తారు. తమ పిల్లలకు తల్లిదండ్రులు ఇతర రోజుల కంటే దుర్గాష్టమి లేదా విజయ దశమి రోజున విద్యాభ్యాసం చేయించడం ఉత్తమంగా భావిస్తారు. ఈ రోజుల్లో చిన్నారుల చేత "ఓంకారం" రాయించి విద్యాభ్యాసం చేయిస్తే చదువు బాగా వస్తుందని విశ్వసిస్తారు. వ్యాపారులు తమ షాపులు, వ్యాపార సంస్థలను పూవులతో అలంకరించుకుని దుర్గాదేవి పూజ చేసుకుంటారు. వాహనాలను శుభ్ర పరచుకుని పసుపు, కుంకుమ పూలతో అలంకరించుకుని పూజిస్తారు. నిమ్మకాయ, కొబ్బరికాయ, గుమ్మడి కాయలతో దిష్టి తీసి కొడతారు. కొత్తగా వ్యాపారం దుర్గాష్టమి, విజయ దశమి రోజుల్లో ఆరంభించడం శుభ సూచకంగా భావిస్తారు. సమీపంలోని అమ్మవారి ఆలయాలను సందర్శించడం చేయాలి. శక్తి కొలది గోమాతకు ఏదైనా గ్రాసం తినిపించి మూడు ప్రదక్షిణలు చేస్తే మంచిది.

## నందమూరి బాలకృష్ణ అన్ స్టాపెబుల్ షూటింగ్ లో పాల్గొన్న అభిమానులు

**-యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి**




హైదరాబాద్ అక్టోబర్10,ప్రజా స్వేచ్ఛ
నటసింహ నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానం తో నిర్మాత అల్లు అరవింద్ ఆహా ఓ టీ టీ ప్లాట్ ఫామ్ లో వస్తున్న అన్ స్టాపెబుల్ విత్ ఎన్ బి కే సీజన్ 4 కార్యక్రమం య్నెక్క షూటింగ్ బుధవారం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియో లో జరిగింది అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు జనగామ తిరుపతి తెలిపారు. దీనికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి నటసింహం నందమూరి బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు అని అన్నారు. ఈరోజు జరిగిన షూటింగ్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వారి తల్లి కూతురు కొడుకుతో సహా పాల్గొన్నారు అని తెలిపారు. ఎంతో ఉల్లాసంగా ఆహ్లాదంగా జరిగిన ఈ కార్యక్రమం ఆద్యాంతం బాలకృష్ణ ఎనర్జిటిక్ గా కనిపిస్తూ అభిమానులను అలరించారు. బాలయ్య బాబు అడిగిన ప్రశ్నలకు అల్లు అర్జున్ తనదైన స్టైల్ లో సమాధానం చెప్పి కార్యక్రమాన్ని రక్తి కట్టించారు అని అన్నారు. త్వరలో ఆహా ఓ టీ టీ లో ప్రసారం అయ్యే ఈకార్యక్రమం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుంది అని అన్నారు. అనంతరం అభిమానులను ప్రతిఒక్కరిని నటసింహ నందమూరి బాలకృష్ణ పలకరించి ఫోటోలు దిగి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని సమాజానికి ఉపయోగా పడే కార్యక్రమాలు అభిమానులు చేయాలి అని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఇతరులకు ఆదర్శవంతంగా ఉండాలి అని అభిమానులను ఉద్దేశించి నటసింహం నందమూరి బాలకృష్ణ అన్నారు. చిత్రపరిశ్రమలో అడుగుపెట్టి 50 వసంతాలు పూర్తి అయినా మరిన్ని గొప్ప చిత్రాలు తెస్తాను అని అన్నారు.


## అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న బండి రమేష్





కూకట్ పల్లి ప్రజా స్వేచ్ఛ
నగరంలో దసరా ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విజయదుర్గ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమకు బుధవారం రాత్రి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాకారులచే ఇక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన బండి రమేష్ వారిని నిర్వాహకులను అభినందించారు అమ్మదాయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని అన్నదాత ప్రజలు భక్తులు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు అమ్మవారు గురువారం సరస్వతి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు కార్యక్రమంలో నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు ప్రవీణ్ కుమార్, గంధం రాజు, రామస్వామి, రామారావు, శివ చౌదరి, బచ్చుమల్లి నలిని కాంత్ , సంధ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.





శేరిలింగంపల్లి అక్టోబర్ 10,ప్రజా స్వేచ్ఛ
అసెంబ్లీ ప్రాంగణంలో దసరా పర్వదినం సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఛాంబర్ లో జరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను పి ఎస్ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసారు. ఈ కార్యక్రమంలో లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నర్సింహా చార్యులు కార్పొరేటర్లు శ్రీ రాగం నాగేందర్ యాదవ్ గారు, శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు ఉప్పలపాటి తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు

**-మహా అన్న ప్రసాదాల వితరణ**

ఖమ్మం అక్టోబర్ 10, ప్రజా స్వేచ్ఛ
ఖమ్మం నగరంలో గల కొత్తగూడెం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా దేవి నవరాత్రులు బతుకమ్మ వేడుకలు గత అనేక సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి జీవించాలని ప్రజల మనోభావాలకు అనుగుణంగా సిపిఐ పార్టీ నడుచుకుంటుందని అందువలనే అనేక సంవత్సరాలుగా కొత్తగూడెంలో పార్టీ ఆధ్వర్యంలో ఈలాంటి కార్యకమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఈరోజు దేవి నవరాత్రులు సందర్భముగా భక్తులకు, ప్రజలకు మహా అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమానికి సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగిందని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో కొత్తగూడెం సిపిఐ శాఖ కార్యాలయ ఆవరణలో ఈ రెండు దేవి నవరాత్రులు, బతుకమ్మ వేడుకలు అనాదిగా కొనసాగిస్తున్నామని తెలియజేశారు. మహా అన్న ప్రసాదాల వితరణకు అనేక మంది దాతలు సహృదయంతో సహకరించారని వారందరికీ అమ్మవారి అనుగ్రహం ఉండాలని కోరుకున్నారు.



బతుకమ్మ సంబరాల్లో ప్రతి రోజూ మహిళలు ఆనందంగా ఉత్సాహంగా పాల్గొంటు ఆడి పాడుతున్నారని ఎల్లప్పుడు ఈవిధంగా ప్రతి పండగను జరుపుకోవాలని కోరారు. మహా అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన మహా అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో సిపిఐ 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సిపిఐ కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హనుమంతరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, రావి శివరామకృష్ణ, సిపిఐ శాఖ సభ్యులు అమరారపు యశ్వంత్, లక్కా రోహిత్, దంతాల శ్రీకాంత్, షేక్ మాబు, భూమా రాంమూర్తి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ముద్ర బోయిన అప్పారావు. 15వ డివిజన్ శాఖ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు ఎస్కే మీరా ఎస్కే ఫకీరు లక్క వీరయ్య



పొట్ట ప్రసాద్ రాపోలు కొండలు 14వ డివిజన్ శాఖ కార్యదర్శి రామనాథం మత్స్య పరిశ్రమ సహకార సంఘంకార్యదర్శి పోతురాజు వెంకటేశ్వర్లు తుపాకుల పేరమ్మ, మాకనబోయిన పార్వతి, అమరారపు వెంకటమ్మ,లక్కా రేణుక, సీతం రమాదేవి, రామాంజం లాలమ్మ, యం. త్రివేణి, పగడాల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం ఏర్పాటు...

భద్రాచలం: అక్టోబర్ 10 ప్రజా స్వేచ్ఛ
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల ప్రకారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో అర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్షరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహాకారంతో జిల్లా నందు నాలుగు రోజుల దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండల పరిషత్ కార్యాలయము- భద్రాచలం నందు దివ్యాంగుల సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో 126 మంది దివ్యాంగులను బ్యాటరీ ట్రైసైకిల్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి



యంత్రాలు, ఆంధుల చేతికర్రలు కృత్రిమ అవయవాలు, చంకకర్రలు కొరకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సహాయ ఉపకరణాలు ఆలింకో నుండి అందిన వెంటనే పంపిణీ చేయబడును. నేటి ఎంపిక శిబిరానికి హాజరు కాలేని వారు రేపు ఐ.డి.ఓ.సీ.కార్యాలయం పాల్వంచ నందు జరిగే దివ్యాంగుల ఎంపిక శిబిరానికి హాజరు కావొచ్చును. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. ఈ.ఓ. శ్రీనివాస్, సీ.డి.పి.ఓ. నవ్య శ్రీ, అలింకో సిబ్బంది రష్మి రంజాన్ శెట్టి, అభిషేక్ ద్వివేది, సూపర్వైజర్స్ సౌమ్య, అనసూర్య, రాజేశ్వరి, వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## బిజినెస్

# కస్టమర్లకు బీఎస్ఎన్ఎల్ స్పెషల్ ఫీచర్..

# జియో, ఎయిర్‌టెల్, వొడఫోన్ ఐడియా గట్టిపోటీనే..

## అదానీని దాటేసిన ముకేశ్ అంబానీ

### 108 బిలియన్ డాలర్లతో దేశీయ శ్రీమంతుడు
### ఫోర్బ్స్ సంపన్నుల జాబితా విడుదల



రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మళ్లీ దేశీయ శ్రీమంతుడిగా అవతరించారు. 119.5 బిలియన్ డాలర్ల సంపదతో దేశీయ కుబేరుల జాబితాలో తొలి స్థానం దక్కించుకున్నారని ప్రస్తుత సంవత్సరానికిగాను ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. గతేడాదికాలంలో ముకేశ్ సంపాదన 27.5 బిలియన్ డాలర్లు పెరిగి 119.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు తెలిపింది. ప్రపంచ కుబేరుల జాబితాలో ఆయన 13వ స్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానంలో గౌతమ్ అదానీ నిలిచారు. గడిచిన ఏడాదికాలంలో గౌతమ్ అదానీ సంపద 48 బిలియన్ డాలర్లు పెరిగి 116 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. దేశీయ 100 మంది శ్రీమంతులు సంపద విలువ 1.1 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2023లో 799 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద 40 శాతం అధికమై ట్రిలియన్ డాలర్లు అధిగమించింది. స్టాక్ మార్కెట్లు పుంజుకోవడం ఇందుకు కారణమని పేర్కొంది.జాబితాలోకి పార్థసారథి రెడ్డి ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన జాబితాలోకి కొత్తగా ఇద్దరు తెలుగువాళ్లు ప్రవేశించారు. వీరిలో హెటిరో గ్రూపు ఫౌండర్ బీ పార్థ సారథి రెడ్డి ఉన్నారు. 3.85 బిలియన్ డాలర్ల సంపదతో 81వ స్థానంలో ఉన్నారు. అలాగే బయోలాజిక్ ఈ అధినేత మహిమా దాట్లా 3.3 బిలియన్ డాలర్లతో 100వ స్థానంలో నిలిచారు.

దేశీయ టెలికాం వ్యాపారంలో బీఎస్ఎన్ఎల్ అతిపెద్ద ఆటగాడిగా అవతరించేందుకు రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఈ రంగంలో ప్రైవేటు ఆటగాళ్ల హవా ఒకపక్క కొనసాగుతుండగా.. మరోపక్క ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీ స్పెషల్ ఫీచర్లు, ఆఫర్లతో కస్టమర్లను ఆకర్షిస్తోంది. ఇదే క్రమంలో బీఎస్ఎన్ఎల్ తాజాగా జియో, ఎయిర్‌టెల్, వొడఫోన్ ఐడియాలు తమ యూజర్లకు అందించని సరికొత్త ఫీచర్ తీసుకొచ్చింది. రోజూ కోట్ల మంది టెలికాం యూజర్లు ఎదుర్కొంటున్న ఈ ప్రధాన సమస్యకు పరిష్కారాన్ని తీసుకొచ్చింది. దేశంలోని ప్రైవేటు టెలికాం ఆపరేటర్లు కొన్ని నెలల కింద తమ టారిఫ్ రేట్లను పెంచిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జియో రేట్ల పెంపును ప్రారంభించగా దానిని ఇతర ఆపరేటర్లు ఫాలో అయ్యారు. ప్రధానంగా కంపెనీలు 5జీ పెట్టుబడులు, నెట్ వర్క్ విస్తరణపై ఎక్కువగా పెట్టుబడులు పెట్టడంతో ఆ ఖర్చులను భర్తీ చేసుకునేందుకు వీలుగా రేట్ల పెంపుకు పాల్పడ్డాయి. ఈ క్రమంలో చాలా మంది ఘర్ వాపసీ నినాదంతో తిరిగి బీఎస్ఎన్ఎల్ వైపు మారారు. అయితే యూజర్లను సంతోష పెట్టేందుకు వేగంగా 4జీ సేవల విస్తరణను




కొనసాగిస్తున్న ప్రభుత్వ టెలికాం దిగ్గజం నెట్‌వర్క్‌లను పరిచయం చేసేందుకు సైతం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ సమయంలోనే తన యూజర్లకు స్పామ్ కాల్స్ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సులభతరమైన పద్ధతిని అందుబాటులోకి తీసుకొచ్చింది. స్పామ్, నకిలీ కాల్స్ సందేశాలను నిరోధించేందుకు వినియోగదారులు BSNL సెల్ఫ్ కేర్ యాప్‌కి వెళ్లి కొన్ని వివరాలను ఇవ్వాల్సి ఉంది. అయితే ప్రస్తుతం దేశంలోని ఇతర టెలికాం ఆపరేటర్లు ఇలాంటి సర్వీస్ అందించటం లేదని తెలుస్తోంది. కస్టమర్ తనకు ఇబ్బంది కలిగించే నకిలీ సందేశాలు లేదా కాల్స్ గురించి ఇక సులువుగా ఫిర్యాదు చేయవచ్చని బీఎస్ఎన్ఎల్ తెలిపింది. ఇందుకోసం సెల్ఫ్ కేర్ యాప్‌లో ఎడమవైపు ఉన్న మూడు లైన్ల మెనుపై క్లిక్ చేసి.. అందులో ఫిర్యాదుల ఎంపికపై క్లిక్ చేయాల్సి ఉంటుంది. అక్కడ మీరు ఎస్ఎమ్ఎస్ లేదా వాయిస్ ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చు. నిరంతరం కొత్త కస్టమర్ల చేరికను చూస్తున్న ప్రభుత్వ టెలికాం దిగ్గజం టాటాలతో జతకట్టిన తర్వాత తిరిగి పూర్వ వైభవాన్ని పొందేదిశగా ప్రయాణం కొనసాగిస్తోంది. BSNL 4జీ, 5జీపై పనిచేస్తున్న వేళ ఇప్పటికే అగ్రఆటగాడు జియో యూజర్లను కోల్పోయి కొంత నష్టాన్ని చూడగా.. వొడఫోన్ ఐడియా, ఎయిర్ టెల్ అధిక సంఖ్యలో కస్టమర్లను కోల్పోతున్నాయి. దాదాపు దశాబ్దకాలం నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ కంపెనీ ప్రస్తుతం తిరిగి పుంజుకుంటూ సరసమైన ధరలకు సేవలను అందుబాటులోకి తీసుకురావటంపై యూజర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీసీఎస్ లాభం 11,909 కోట్లుక్యూ2లో 5 శాతం పెరిగిన ప్రాఫిట్

### -రూ.10 డివిడెండ్ ప్రకటించిన సంస్థ

దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.11,909 కోట్ల నికర లాభాన్ని గడించింది. మార్జిన్లు తగ్గుముఖం పట్టడంతో లాభాల్లో వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితమైందని పేర్కొంది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.11,342 కోట్ల లాభంతో పోలిస్తే 4.99 శాతం వృద్ధిని కనబరుచగా..జూన్ త్రైమాసికంలో వచ్చిన




రూ.12,040 కోట్ల లాభంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. 2023-24 రెండో త్రైమాసికంలో రూ.60,698 కోట్లగా నమోదైన కంపెనీ ఆదాయం గత త్రైమాసికానికిగాను 7.06 శాతం వృద్ధితో రూ.64,988 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. గత కొన్ని త్రైమాసికాలుగు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఈ త్రైమాసికంలోనూ కొనసాగాయని టీసీఎస్ సీఈవో, ఎండీ కే కృతివాసన్ తెలిపారు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాలు రికవరీ బాట పట్టాయని, గత త్రైమాసికంలో స్వల్ప వృద్ధిని నమోదు చేసుకున్నాయన్నారు. మరోవైపు, రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌ను ప్రతిపాదించింది. ఈ ఏడాది డివిడెండ్ ప్రకటించడం ఇది రెండోసారి.

## బ్రూక్, రూట్ విధ్వంసక బ్యాటింగ్..

### ఓటమి అంచున పాకిస్థాన్




సొంతగడ్డపై పాకిస్థాన్‌కు మరో టెస్టు ఓటమి ఎదురవ్వనుంది. ఈమధ్యే బంగ్లాదేశ్ చేతిలో చిత్తుగా ఓడి సిరీస్ సమర్పించుకున్న పాక్.. ముల్తాన్‌లో ఇంగ్లండ్ దెబ్బకు తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సగానికిపైగా వికెట్లు కోల్పోయింది. హ్యారీ బ్రూక్(317), జో రూట్(262)ల విధ్వంసక బ్యాటింగ్‌కు గస్ అట్కిన్సన్(2/28), బ్రైడన్ చేజ్(2/39)ల జోరు తోడవ్వడంతో పాకిస్థాన్ కుదేలైంది. నాలుగో రోజు ఆట ముగిసే సరికి సెంచరీ హీరో అఘా సల్మాన్(41), అమర్ జమాల్(27)లు క్రీజులో ఉన్నారు. ఇంకా 115 పరుగులు వెనకే ఉన్న పాక్.. ఆఖరి రోజు తొలి సెషన్‌లో మరో రెండు వికెట్లు కోల్పోయిందంటే ఓటమి పాలవ్వడం పక్కా.ముల్తాన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ గెలుపు వాకిట నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో మాజీ సారథి జో రూట్(262 : 375 బంతుల్లో 17 ఫోర్లు).. హ్యారీ బ్రూక్(317: 322 బంతుల్లో 29 ఫోర్లు, 3 సిక్సర్లు)లు విధ్వంసంతో భారీ స్కోర్ కొట్టింది. 823-7 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి పాక్‌ను రెండో ఇన్నింగ్స్‌కు ఆహ్వానించింది. మొదటి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేసిన పాక్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తడబడింది.తొలి బంతికే క్రిస్ వోక్స్ ఓపెనర్ అబ్దుల్లా షఫీక్(0)ను బౌల్డ్ చేయగా.. అట్కిన్సన్ తన పేస్‌తో షాన్ మసూద్(25)ను బోల్తా కొట్టించాడు. ఇక మాజీ సారథి బాబర్ ఆజాం(5) మరోసారి నిరాశపరచగా.. క్రీజులో కుదురుకున్న సాద్ షకీల్(29)ను జాక్ లీచ్ పెవిలియన్ పంపాడు. 82 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన పాక్‌ను అఘా సల్మాన్(41), అమర్ జమాల్(27)లు ఆదుకున్నారు. దాంతో, నాలుగో రోజు ఆట ముగిసే సరికి పాక్ 6 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసిందందే. ఈ ఇద్దరు వికెట్ల పతనాన్ని అడ్డుకోవడంతో ఫలితం కోసం ఇంగ్లండ్ ఎదురు చూడాల్సి వచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ షాన్ మసూద్(151), అబ్దుల్లా షఫీక్(102), అఘా సల్మాన్(104)ల శతకమోతతో పాక్ 556 పరుగులకు ఆలౌటయి

## రిటైర్మెంట్ ప్రకటించిన రఫెల్ నాదల్

టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ ఆటకు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలకు పైగా సుదీర్ఘమైన కెరీర్ ఆడిన నాదల్ గురువారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల ఈ స్పెయిన్ దిగ్గజం వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్‌లో చివరిసారిగా బరిలోకి దిగి ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడు. రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించాడు. సోషల్ మీడియాలో వీడియోను పోస్ట్ చేసి రఫెల్ నాదల్ ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించాడు. "మీతో ఓ విషయాన్ని పంచుకోవడానికి వచ్చాను. ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్ అవుతున్నాను. గత కొన్నాళ్లు.. ముఖ్యంగా గత రెండేళు కష్టతరంగా సాగాయి. నేను పరిమితులు లేకుండా ఆడానని నేను అనుకోవట్లేదు" అని రఫెల్ నాదల్



భావోద్వేగంతో పేర్కొన్నాడు. గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్న నాదల్ ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో మూడింట పాల్గొనలేదు. చివరగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన నాదల్ నిరాశపరిచాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టాడు. కాగా, ఓవరాల్‌గా రఫెల్ నాదల్ 22 గ్రాండ్ స్లామ్స్ టైటిళ్లు సాధించాడు. 14 సార్లు ఫ్రెంచ్ ఓపెన్, రెండు సార్లు వింబుల్డన్, నాలుగు సార్లు యూఎస్ ఓపెన్, రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్‌లలో ఛాంపియన్‌గా నిలిచాడు. అంతేగాక రఫెల్ నాదల్ 2008 ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించాడు. స్పెయిన్ తరఫున అనేక డేవిస్ కప్ విజయాలు, 90 ఏటీపీ టైటిళ్లు గెలిచాడు. బిగ్ త్రీలో..రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లపై నాదల్ అద్భుత పోరాటంతో అపూర్వ విజయాలు సాధించాడు.

## స్పోర్ట్స్

## ఇవాళ నుంచే రంజీ యుద్ధం..

### షెడ్యూల్ తెలుసా..?




దేశవాళీ క్రికెట్‌లో వరల్డ్ కప్‌తో సమానంగా భావించే రంజీ ట్రోఫీకి వేళైంది. జాతీయ జట్టులో చోటు ఆశించే కుర్రాళ్లకు వీసా లాంటిదిగా భావించే ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ ఇవాళ నుంచే మొదలవ్వనుంది. శుక్రవారం ప్రారంభం కానున్న రంజీ సీజన్ 2024-25 ఆరు నెలలు.. అంటే వచ్చే ఏడాది మార్చి వరకూ కొనసాగనుంది. ఈసారి 32 జట్లు పాల్గొంటుండగా.. ముంబై డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగనుంది.నిరుడు రంజీ సీజన్‌లో బిజీ షెడ్యూల్‌పై పలువురు ఆటగాళ్ల అభ్యంతరాల నేపథ్యంలో బీసీసీఐ కీలక మార్పులు చేసింది. లీగ్ మ్యాచ్‌లు.. ఆపై క్వార్టర్, సెమీస్‌లకు కొంత విరామం ఇస్తూ టోర్నీని జరిపేందుకు సిద్ధమవుతోంది. గ్రూప్ దశలో ఒక్కో జట్టు ఏడు మ్యాచ్‌లు ఆడనుంది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు వచ్చే ఏడాది ఫిబ్రవరి 8 నుంచి.. ఆ తర్వాత ఫిబ్రవరి 17 నుంచి సెమీఫైనల్స్.. ఫిబ్రవరి 26న ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు.

### ఎలైట్ గ్రూప్స్ జట్లు ఇవే

రంజీ ట్రోఫీ సీజన్ 2024-25లో భారత్‌లోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన జట్లు పోటీ పడనున్నాయి. వీటిని ఎలైట్ గ్రూప్ ఏ, ఎలైట్ గ్రూప్ బీ, ఎలైట్ గ్రూప్ సీ, ఎలైట్ గ్రూప్ డీలుగా విభజించారు. ఇంతకూ ఆ జట్లు ఏవంటే.. బరోడా, జమ్మూ కశ్మీర్, మహారాష్ట్ర, మేఘాలయ, ముంబై, ఒడిశా, సర్వీసెస్, త్రిపుర, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హైదరాబాద్, పుదుచ్చేరి, రాజస్థాన్, ఉత్తరాఖండ్, విదర్భ, బెంగాల్, బిహార్, హర్యానా, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, అస్సాం, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, జార్ఖండ్, రైల్వేస్, సౌరాష్ట్ర, తమిళనాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492